

మామడ : పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి



దిలావర్‌పూర్ : మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- డీఎస్పీ జీవన్‌రెడ్డి
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పండుగలా హరితోత్సవం

మామడ, జూన్ 19 : పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీఎస్పీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మామడ పోలీస్ స్టేషన్‌లో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. పోలీస్ సిబ్బందితో కలిసి డీఎస్పీ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు. పొన్కల్ ప్రాథమిక పాఠశాలలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి మొక్కలు నాటారు. అన్ని గ్రామాల్లో హరితోత్సవం నిర్వహించారు. హెచ్ఎంలు రాంచందర్,మహేశ్, ఉప సర్పంచ్ నరేశ్‌రెడ్డి, ఎఫ్‌బీవో నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణారెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యం, నాయకులు ముత్యం, ఉమేశ్‌రెడ్డి, ఇప్ప గంగారెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సోన్‌లో..**

సోన్, జూన్ 19 : మండలంలో తెలంగాణ హరితోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మండలం నీలాయిపేట్, అక్కాపూర్, మేడిపెల్లి, డ్యాం గాపూర్, రత్నాపూర్‌కాండ్లీ, ముజ్గి, సోన్ మండ లం కడ్తాల్, పాక్‌పట్ల, న్యూవెల్మల్ బొప్పారం గ్రామాల్లో మొక్కలు నాటారు. నిర్మల్ మండలం ముజ్గిలో పోలీసుల ఆధ్వర్యంలో సీఐ బీ శ్రీనివాస్, ఎస్ఐ చంద్ర మోహన్, సోన్‌లోని సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ సంతోషం రవీందర్, పీఏసీఎస్ కార్యాలయంలో కృష్ణప్రసాద్‌రెడ్డి, బొండ్ల గంగాధర్ మొక్కలు నాటారు. గ్రామాల్లో సర్పంచ్‌లు మొక్కలు నాటారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కా నిర్మల్ మండలంలోని న్యూపోచంపాడ్ గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతివనంలో ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి మొక్కలు నాటారు. పర్యావరణంలో సమతుల్యత కోసం మొక్కలను పెంచాలని కోరారు. ఎంపీడీవో సాయిరాం, గ్రామ సర్పంచ్ భూమయ్య, మాజీ ఎంపీటీసీ మహేశ్‌రెడ్డి, ఏపీవో తుల రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



నిర్మల్‌చైన్‌గేట్ : జిల్లా దవాఖానలో మొక్క నాటుతున్న సూపరింటెండెంట్, పాల్గొన్న వైద్య సిబ్బంది



లక్ష్మణచాంద : కస్తూర్బాలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ రాజేశ్వర్, అధికారులు

**సారంగాపూర్‌లో..**

సారంగాపూర్, జూన్ 19 : జామ్, సారంగాపూర్, కౌట్ల(బీ), ధని, ఆలూర్, చించోలి(బీ), బీరవెల్లి, వంజర్ తదితర గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటారు. ఎంపీటీసీ మహిపాల్ వనజ, ఉపసర్పంచ్ కరిపె విలాస్, కో–ఆప్షన్ మెంబర్ ముద్రం దినేశ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, సీసీ సునిత, టీఏ రజిత, ఎఫ్‌బీవో స్రవంతి, ఎఫ్ఏ నాగయ్య, నాయకులు మహిపాల్ నారాయణ, సీఏలు పాల్గొన్నారు.

**లక్ష్మణచాందలో..**

లక్ష్మణచాంద, జూన్ 19 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి ఒక్కో మొక్క నాటారు. నాటిన మొక్కను ఒక్కో విద్యార్థి దత్తత తీసుకుని పరిరక్షించాలని వారికి సూచించారు. తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరొద్దీన్, పాఠశాల ప్రత్యేకాధికారి నవిత, బీఆర్ఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి అడ్వాల రమేశ్, అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సారంగాపూర్ : జామ్‌లో మొక్కలు నాటుతున్న నాయకులు, అధికారులు

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), జూన్ 19 : నాయకులు, అధికారులు రామాలయం వద్ద మొక్కలు నాటారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ చిన్న రామయ్య మాట్లాడుతూ సృష్టిలో ప్రాణుల మనుగడకు మొక్కలు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సృజన, మైత్రిలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు నాయకులకు మొక్కలను అందజేశారు. ఎంపీడీవో అల్లాడి వనజ, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్‌బీఎస్ జిల్లా సమితి సభ్యుడు కొండ్ర రమేశ్, సర్పంచ్ రాంరెడ్డి, ఎఫ్ఎస్వో అలేఖ్య, ఎఫ్‌బీవో అనుపమ, ఎస్వో సునిత, బర్కుంట గంగారాం,కోఆప్షన్ మెంబర్ ఫసి, జుబేర్, సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**దిలావర్‌పూర్‌లో..**

దిలావర్‌పూర్, జూన్ 19 ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మొక్కలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు వీరేశ్‌కుమార్, ఒడ్నం సవిత, తిరుమల, గంగారెడ్డి, ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**సోఫీనగర్‌లో..**

నిర్మల్ టౌన్, జూన్ 19 : నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ గురుకుల పాఠశాలతో పాటు బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ గంగశంకర్, గంగాధర్, రవికిరణ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జలజ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా దవాఖానలో..**

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 19 : నిర్మల్ ప్రధాన దవాఖానలో సూపరింటెండెంట్ దేవేం దర్ రెడ్డి, వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. ఆర్ఎంవో వేణుగోపాలకృష్ణ, నర్సింగ్ సూపరిం టెండెంట్ భారతి, కృష్ణవేణి, హెడ్‌నర్సు శోభ, అబ్బు అమీర్, చారి, సంతోష్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హార్డ్‌కాపీలు తమ వద్దే ఉంచుకోవాలి

నిర్మల్ టౌన్, జూన్ 19 : బీసీ సంక్షేమ శాఖ ద్వారా కుల వృత్తుల వారికి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు దానికి సంబంధించిన హార్డ్‌కాపీలను వారి వద్దనే ఉంచుకోవాలని బీసీ సంక్షేమశాఖ జిల్లా ఇంచార్జి అధికారి లోకేశ్వర్‌రావు తెలిపారు. ప్రభుత్వం బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి హార్డ్‌కాపీలతో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, బీసీ సంక్షేమశాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## నేడు విద్యా దినోత్సవం

నిర్మల్ టౌన్, జూన్ 19 : నిర్మల్‌లోని సోఫీనగర్ గురుకుల పాఠశాల, కళాశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగశంకర్ తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి పోషకులు, అధ్యాపకులు హాజరుకావాలని కోరారు.

## ప్రతిభా పురస్కారాలకు ఎంపిక

నిర్మల్ అర్బన్, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఈ నెల 20న జరిగే విద్యా దినోత్సవం సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ చూపిన అధికారులు, అధ్యాపకులకు విద్యాశాఖ పురస్కారాలను ప్రదానం చేయనుందని అధ్యాపకులు తెలిపారు. ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎం సుధాకర్, ఉత్తమ అధ్యాపకులుగా పవన్ కుమార్ పాండే, పీజీ రెడ్డి, రవి కుమార్, గోనెల సుభాష్ ఎంపికయ్యారు. అధ్యాపకులను ప్రిన్సిపాల్ భీమారావు అభినందించారు.

## రేపు అంతర్జాతీయ యోగాదినోత్సవం

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 19 : ఈ నెల 21 న నిర్మల్‌లోని వశిష్ట డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న 9 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఆయూష్ అధికారి గంగాదాస్ పేర్కొన్నారు. యోగా వసుధైక కుటుంబం అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ

నర్సాపూర్ (జీ), జూన్ 19 : మండల కేంద్రంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.87 లక్షల నిధులతో చేపట్టనున్న ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ రాంరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ లభించిందన్నారు. జడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీడీవో అల్లాడి వనజ, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు కొండ్ర రమేశ్, ఎంపీటీసీ మల్లేశ్, సర్పంచ్ రాంరెడ్డి, శ్రీధర్, కిషన్‌రావ్, భూమేశ్, మోహన్ రావు, నర్సయ్య, నారాయణ, పూర్ణ చందర్, రమణారావు పాల్గొన్నారు.

**WANTED**
**PRINCIPAL AND LECTURERS**

| POST | ELIGIBILITY |
|---|---|
| PRINCIPAL: | MA/M.Sc and M.Ed NET/SET and Ph.D with 8 Years of Exeperience in secondary School with 55% Marks and good academic record. |
| LECTURERS: | MA/M.Sc and M.Ed NET/SET Qualified 55 % Marks and Good Academic Record. |
| SUBJECT: | MATHS/BIO-SCIENCE/ENGLISH/ TELUGU/ URDU & HINDI |

Interested candidates may drop your RESUME at the College along with attested Xerox copies and 2 Passport Size Photos within 10 days of this notification.

Correspondent
**PANCHSHEEL EDUCATIONAL SOCIETY, NIRMAL**
**PANCHSHEEL COLLEGE OF EDUCATION**
**GAJULPET, NIRMAL**
Email: panchsheel.net@gmail.com, website:www.panchsheel.net
**Mob.No.9948808786, 9666420004**



నర్సాపూర్(జీ) : ప్రజాప్రతినిధులు, నాయకులకు మొక్కలను అందజేస్తున్న కస్తూర్బా గాంధీ విద్యార్థులు



నిర్మల్‌టౌన్ : మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ గంగాధర్